కృష్ణకాలనీ : రెడ్డికాలనీలో బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం

భూపాలపల్లి రూరల్ : పట్టణంలో నిర్వహిస్తున్న ప్రచారం

చిట్యాల : ప్రచారం చేస్తున్న జడ్పీటీసీ సాగర్

టేకుమట్ల : రాఘవరెడ్డిపేటలో..

హోరెత్తుతున్న బీఆర్ఎస్ ప్రచారం

- ఇంటింటికీ వెళ్తున్న నాయకులు, ప్రజాప్రతినిధులు
- అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు మ్యానిఫెస్టోను వివరిస్తున్న శ్రేణులు
- గండ్రను భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థన

కృష్ణకాలనీ, నవంబర్ 1 : భూపాలపల్లి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత గండ్ర వెంకటరమణారెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గండ్ర హరీశ్ రెడ్డి అన్నారు. బుధవారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డు ఎల్‌బీ నగర్‌లో బీఆర్ఎస్ నాయకులు, అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్దన్‌తో కలిసి ఆయన ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అలాగే ఆయా వార్డుల్లో బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరించారు. 1వ వార్డు గడ్డిగానిపల్లి, సెగ్గంపల్లిలో మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గం వెంకటరాణి, 2వ వార్డు ఫక్కీర్ గడ్డలో కౌన్సిలర్ ఆకుదారి మమతా రాయమల్లు, 3వ వార్డు సీఆర్ నగర్‌లో కౌన్సిలర్ పిల్లలమర్రి శారదా నారాయణ, 4వ వార్డు రాజీవ్ నగర్ కాలనీలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేశ్, 5వ వార్డు యాదవ కాలనీ, కృష్ణకాలనీలో వార్డు ఇన్‌చార్జి సింగనవేణి విజేతా చిరంజీవి, 6వ వార్డు కృష్ణకాలనీలో కౌన్సిలర్ ఎడ్ల మౌనికా శ్రీనివాస్, 12, 13 వార్డుల్లోని కాశింపల్లిలో మున్సిపల్ వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, కౌన్సిలర్ మంగళపెల్లి తిరుపతి, 20వ వార్డు శాంతినగర్‌లో వార్డు అధ్యక్షుడు రడపాక రమేశ్, 23వ వార్డు రాజీవ్ నగర్ కాలనీలో కౌన్సిలర్ మేకల రజితా మల్లేశ్, 24, 25వ వార్డుల్లోని కారల్ మార్క్స్ కాలనీలో కౌన్సిలర్లు శిరుప అనిల్, సజ్జనపు స్వామి, 26వ వార్డు టీ-2 క్వార్టర్స్‌లో కౌన్సిలర్ పానుగంటి హారికా శ్రీనివాస్, 27వ వార్డు జవహర్‌నగర్ కాలనీ, జయశంకర్ కాలనీ, రెవెన్యూ కాలనీల్లో వార్డు అధ్యక్షుడు కవ్వంపెల్లి శేఖర్, 30వ వార్డు రెడ్డి కాలనీ, అంబేద్కర్ సెంటర్‌లో కౌన్సిలర్ మాడ కమలా లక్ష్మారెడ్డి, భాజాగృతి జిల్లా అధ్యక్షుడు హరీశ్‌రెడ్డి ప్రచారం నిర్వహించారు.

ముమ్మరంగా ప్రచారం

భూపాలపల్లి రూరల్ : భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 16, 17, 22, 29వ వార్డుల్లో బీఆర్ఎస్ శ్రేణులు బుధవారం ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించాయి. 17వ వార్డు సుభాష్‌కాలనీలో స్థానిక కౌన్సిలర్ ముంజంపెల్లి మురళీధర్ ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరించారు. కార్యక్రమంలో దాసరి బ్రహ్మారెడ్డి, కట్ట నరసింహాచారి, చుక్క బాలరాజు గౌడ్, భాస్కర్, సుధాకర్, భూమయ్య, రమేశ్, సాయి, ఆదిత్య, రాధ, స్వప్న, అనిత పాల్గొన్నారు.

చిట్యాలలో..

చిట్యాల : మండల కేంద్రంతో పాటు, అన్ని గ్రామాల్లో గులాబీ దండు ప్రచారాన్ని జోరుగా కొనసాగిస్తున్నది. చైన్‌పాకలో జడ్పీటీసీ గొర్రె సాగర్ సీఎం కేసీఆర్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. భూపాలపల్లి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఆరెపల్లి మల్లయ్య, టౌన్ అధ్యక్షుడు బుర్ర శ్రీధర్‌గౌడ్, నాయకులు, కార్యకర్తలు కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఆయా గ్రామాల సర్పంచులు, అధ్యక్షుల ఆధ్యర్యంలో ప్రచారం నిర్వహించారు.

టేకుమట్లలో..

టేకుమట్ల : ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ దూసుకుపోతున్నది. మండల నాయకులు, ప్రజా ప్రతినిధులు రోజూ రెండు గ్రామాలకు వెళ్లి అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్నారు. బుధవారం మండలంలోని రాఘవరెడ్డిపేట, ఆశిరెడ్డిపల్లిలో ఇంటింటికీ తిరిగి కారు గుర్తుకు ఓటు వేసి గండ్ర వెంకటరమణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, జడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ పోతనవేణి ఐలయ్య, గునిగంటి మహేందర్‌గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సట్ల రవి, సర్పంచ్‌లు చదువు మధురా మహేందర్‌రెడ్డి, వెలిశెట్టి స్వర్ణలతా సురేశ్, ఎంపీటీసీలు గందం వజ్రాసారయ్య, అనితాసంపత్‌రావు, వెంకటేశ్వర్ రెడ్డి, రవి, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

గణపురంలో..

గణపురం : నియోజకవర్గంలో బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిని చూసి వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్, ఎంపీటీసీ మోటపోతుల శివశంకర్ గౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించగా గండ్ర గౌతంరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై గత ఐదేళ్లలో చేసిన అభివృద్ధి, ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను వివరించి కారుగుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు గుర్రం తిరుపతి గౌడ్, నాయకులు మల్లికార్జున్, రవీందర్ రెడ్డి, చందర్, శ్రీను, సురేశ్, చింటు, సాయి, శ్రీనివాస్, హఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

మొగుళ్లపల్లిలో..

మొగుళ్లపల్లి : మండలంలోని గణేష్‌పల్లిలో బుధవారం జడ్పీటీసీ జోరుక సదయ్య ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ గండ్ర వెంకటరమణారెడ్డి గెలుపునకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ తిప్పారపు యుగంధర్, గడ్డం రాజు, వేశాల రాజు పటేల్ తదితరులు పాల్గొన్నారు.

గణపురం : ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మొగుళ్లపల్లి : గణేశ్‌పల్లిలో ప్రచారం

మహదేవపూర్ : బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరిస్తున్న నాయకులు

జోరుగా.. హుషారుగా..

- బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరిస్తున్న శ్రేణులు
- మధును గెలిపించాలని వినతి

మహదేవపూర్, నవంబర్ 1 : మండల కేంద్రంతో పాటు అంబట్‌పల్లి, సూరారం గ్రామాల్లో బుధవారం బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగింది. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో మేడిగడ్డలోని మల్లికార్జున స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను గడపగడపకూ వివరించారు. మంథని నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీపతి బాపు, సల్మాన్ ఖాన్, కేదారి గీత, ఓడేటి స్వప్న, కలికోట దేవేందర్, కుంభం పద్మ, గోల్కొండ కిరణ్, అలీం ఖాన్, తడకల రమేశ్, ఇబ్రహీం, బసవ శ్రీనివాస్, బండి మహేశ్, రంజిత్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మల్హార్‌లో..

మల్హార్ : మండలంలోని చిన్నతూండ్ల, తాడిచర్ల గ్రామాల్లో బుధవారం మండల యూత్ అధ్యక్షుడు జాగరి హరీశ్, మండ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బూడిది సదానందం ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మ్యానిఫెస్టోను వివరిస్తూ, మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధును భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కాంగ్రెస్ నాయకులు గ్యారెంటీ లేని పథకాలతో ముందుకు వస్తున్నారని విమర్శించారు. ప్రచారంలో పంతకాని చంద్రకళ, పులిగంటి మమతా నర్సయ్య, పొట్ల రాజమ్మ రాజయ్య, పులిగంటి రాములు, ఐలి కిష్టయ్య, ఐలి సతీశ్, సత్యనారాయణ రావు, మహేందర్‌రావు, పులిగంటి మల్లయ్య, జేన నవీన్, ప్రణీత్, మోతుకూరి శ్రీధర్, శేనం నిఖిల్, చల్లా కుమార్, శ్రీను, తాండ్ర మల్లేశ్, బాలయ్య పాల్గొన్నారు.

మల్హార్ : చిన్నతూండ్లలో శ్రేణుల ప్రచారం

డీఈవో కార్యాలయం ప్రారంభం

భూపాలపల్లి రూరల్, నవంబర్ 1 : సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బుధవారం సాయంత్రం జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయాన్ని కలెక్టర్ భవేశ్ మిశ్రాతో కలిసి డీఈవో ఎన్ రాంకుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని కార్యాలయాలు ఒకే ఆవరణలో ఉండడం వల్ల ప్రజలకు మెరుగైన సేవలందుతాయన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రాజేందర్, సూపరింటెండెంట్ శ్రీధర్, ఇంటర్మీడియట్ నోడల్ అధికారి దేవరాజం, సిబ్బంది పాల్గొన్నారు.

దాడి ఘటనలో బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

మహదేవపూర్, నవంబర్ 1 : మెదక్ ఎంపీ, దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్ రెడ్డిపై హత్యాయత్నానికి పాల్పడిన కాంగ్రెస్ బాధ్యులపై చర్యలు తీసుకోవాలని మండల బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నాయకులు తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ పచ్చటి తెలంగాణను చూసి ఓర్వలేక కాంగ్రెస్ పార్టీ హింసా రాజకీయాలకు తెరలేపిందన్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ శ్రీపతి బాపు, పీఏసీఎస్ చైర్మన్ చల్లా తిరుపతి రెడ్డి, మంథని డివిజన్ బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు కేదారి గీతాబాయి, కాళేశ్వర ముక్తీశ్వర ఆలయ డైరెక్టర్ కలికోట దేవేందర్, ఎండీ అలీం ఖాన్, కారెంగుల బాపురావు, నెండ్యాల మనోహర్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

మల్హార్‌లో..

మల్హార్ : కాంగ్రెస్ హింసా రాజకీయాలపై చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ శ్రీనివాస్‌కు బుధవారం బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కుంభం రాఘవరెడ్డి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. అధికారం కోసం అనేక అడ్డదారులు తొక్కుతున్న కాంగ్రెస్‌కు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో మల్క సూర్య ప్రకాష్ రావు, గోనె శ్రీనివాసరావు, వాల యాదగిరి రావు, బత్తుల తిరుపతి, బూడిద సదానందం, నారమల్ల నవీన్, తాండ్ర మల్లేశ్, బాలయ్య, సదానందం, చంద్రమౌలి, సంపత్, నరేశ్, బత్తుల రవితేజ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడిగా పవన్

గణపురం, అక్టోబర్ 1 : భూపాలపల్లి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి ఆదేశాల మేరకు మండల యూత్ అధ్యక్షుడిగా చెల్పూరు గ్రామానికి చెందిన మోతుకూరి పవన్‌ను రాష్ట్ర యూత్ నాయకుడు గండ్ర గౌతంరెడ్డి నియమించారు. ఈ మేరకు బుధవారం నియమాక పత్రం అందజేసి, శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ నడిపెల్లి మధుసూదన్‌రావు, భూపాలపల్లి ఏఎంసీ చైర్మన్ పోలుసాని లక్ష్మీ నరసింహారావు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గండ్ర హరీశ్‌రెడ్డి, మండలాధ్యక్షుడు మోతె కరుణాకర్‌రెడ్డి, ఎంపీటీసీలు చెన్నూరి రమాదేవీ మధూకర్, పీఏసీఎస్ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, అయిత రమేశ్, జెట్టి కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

పవన్‌ను సన్మానిస్తున్న గండ్ర గౌతంరెడ్డి

కుమ్రం భీమ్‌కు ఘన నివాళి

మహదేవపూర్, నవంబర్ 1 : మండల కేంద్రంలో బుధవారం తుడుం దెబ్బ ఆధ్వర్యంలో కుమ్రం భీమ్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం భీమ్ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మడె కుమార్, కాల్నేని రాములు తదితరులు పాల్గొన్నారు.

SVS GROUP OF INSTITUTIONS
HANAMKONDA, TS - 506 015.
(Approved by AICTE, New Delhi & Affiliated to JNTU Hyderabad)
Phone No. 9391949237
(Approved by AICTE, New Delhi & Affiliated to JNTUH, Hyderabad)
TSICET 2023-24 SPOT ADMISSIONS
Applications are invited from the eligible candidates, who have not yet taken admission into M.B.A. Course, The Vacant Seats will be filled as per the guidelines given by The Convenor, TSICET-2023. Eligible candidates should attend the spot admission along with all relevant original certificates on 04/11/2023 at 10:30 AM.
Date: 01/11/2023
Sd/- Secretary